హదీసు 22 الحديث

# స్వర్గపు మార్గం

عَنْ أَبِي عَبْدِ اللَّهِ جَابِرِ (رَضِيَ اللهُ عَنْهُمَا) "أَنَّ رَجُلًا سَأَلَ رَسُولَ اللَّهِ (ﷺ) فَقَالَ: أَرَأَيْت إذَا صَلَّيْت الْمَكْتُوبَاتِ، وَصُمْت رَمَضَانَ، وَأَحْلَلْت الْحَلَالَ، وَحَرَّمْت الْحَرَامَ، وَلَمْ أَزِدْ عَلَى ذَلِكَ شَيْئًا؛ أَأَدْخُلُ الْجَنَّةَ؟ قَالَ: نَعَمْ".

رَوَاهُ مُسْلِمٌ [رقم:١٥].

## పదాల విశ్లేషణ

رَجُلًا 'రజులన్' :
అంటే అన్నొమాన్ బిన్ ఖౌఖల్.

أَرَأَيْتَ 'అరయ్‌త' :
నాకు తెలియపర్చండి.

الْمَكْتُوبَاتُ 'అల్ మక్తూబాత్' :
విధి పరమైన అయిదు పూటల నమాజు.

أَحْلَلْتُ الْحَرَامَ
'అహ్ లల్ తుల్ హరామ' :
నేను వాటిని 'హలాల్' అని భావించి చేసాను.

حَرَّمْتُ الْحَرَامَ
'హర్రమ్తుల్ హరామ' :
నేను వాటిని హరాం గా భావించి దూరంగా వున్నాను.

وَلَمْ أَزِدْ عَلَى ذَلِكَ شَيْئاً
'వలమ్ అజిద్ అలా జాలిక షైఅన్':
నవాఫిల్‌లో నుండి (ఏది చేయను).

أَأَدْخُلُ الْجَنَّةَ
'అ అద్‌ఖులుల్ జన్నత' :
(నేను స్వర్గములో ప్రవేశించగలనా?) :ప్రవేశ మనేది తౌహీద్ పై ఆధారపడియుంది.

نَعَمْ 'నఅమ్' :
ఔను నీవు స్వర్గములో ప్రవేశిస్తావు.

## అనువాదం

హజ్రత్ అబూ అబ్దుల్లాహ్ జాబిర్ (ﷺ) కథనం: ఒక వ్యక్తి దైవ ప్రవక్త (ﷺ) తో ప్రశ్నించాడు: అన్నాడు నాకు తెలియపర్చండి: నేను ఫర్జ్ (విధిపరమైన) నమాజులు చేస్తున్నట్లైతే, మరి రమదాన్ ఉపవాసాలు వుంటున్నట్లైతే, హలాల్ (ధర్మసమ్మతమైన వాటి)ని హలాల్‌గా నమ్ముతున్నట్లైతే, మరియు హరామ్ (నిషిద్ధపరమైన వాటి)ని హరామ్‌గా నమ్ముతున్నట్లైతే, వీటికి మించి ఏమి చేయనట్లైతే. (అలాంటప్పుడు) నేను స్వర్గములో ప్రవేశించగలనా? (ఆయన) (ﷺ) అన్నారు: ఆ!! (ప్రవేశించగలవు).

---

**పుస్తక సూచనలు** సహీహ్ ముస్లిం- 15.

## హదీసు ప్రయోజనాలు

1. ఉత్తమంగా ప్రశ్నించడం కూడ ఒక కారణమవుతుంది కోరుకునే దాన్ని సాధించటానికి.
2. మనిషి స్వర్గపు ఆశతో, నరకపు భయముతో అల్లాహ్‌ను ఆరాధించకూడదు అనే **'సూఫీలు'** చేస్తున్న వాదనను ఖండించబడింది. వాస్తవానికి ఇబ్రాహీం ప్రవక్త తనమిత్రుడి (అల్లాహ్) తో ఇలా చెప్పడం జరిగింది: **"అనుగ్రహభరితమైన స్వర్గానికి వారసులయ్యే వారిలో నన్ను కూడ చెయ్యి."**
3. కర్మలు స్వర్గములో ప్రవేశమునకు కారణమవుతాయి.
4. స్వర్గము పొందుటకు సహాబాల యొక్క ఉత్సాహం తెలుస్తుంది.
5. ఇస్లాం శుభవార్తనిస్తుంది. దాని గమ్యం స్వర్గము అని సూచిస్తుంది.

## హదీసు ఉల్లేఖులు

### హజ్రత్ అబూ అబ్దుల్లాహ్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) :

అబూ అబ్దుల్లాహ్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ హరామ్ బిన్ కలబ్ బిన్ ఘనమ్ పేరు. 'కున్నియత్' అబూ అబ్దుల్లాహ్. అత్యధిక ఉల్లేఖనాలు చేసిన సహాబల్లోని వారు. 'అన్సార్' తెగ 'బను సలమ్'తో సంబంధము వున్న కారణంగా సలమీ, అన్సారీ, అని పిలవబడ్డారు. **'బదర్'** యుద్ధములో పాల్గొనియున్నారు. కొంత మంది చరిత్రకారుల అభిప్రాయం ప్రకారం **'బదర్'** మరియు **'ఉహద్'** యుద్ధాలే కాకుండా అన్ని యుద్ధాల్లో పాల్గొనియున్నారు. **'సిఫ్ఫీన్'** యుద్ధములో కూడ పాల్గున్నారు. తన జీవితపు చివరి దశలో చూపులేకుండా పోయింది. 74వ హి.శ. 94 సంవత్సరాల వయస్సులో మరణించారు. **'బైతే ఉఖ్‌బా'**లో పాల్గున్నవారిలో 'మదీన'లో అందరికంటే చివరిగా మరణించారు. కొందరైతే వారి మరణ సంవత్సరము 77 హి.శ. అని అంటున్నారు. వారి 'జనాజ' నమాజ్ 'అబాన్ బిన్ ఉస్మాన్' (ఆ కాలపు 'మదీన' పాలకుడు) చదివించారు. ఆయన 1540 హదీసులు ఉల్లేఖించియున్నారు.

(రి.సా. ఉర్దు-1, పేజి:38)